తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
15 జూన్ 2026
పేజీలు : 8

**జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభం**

**కొత్త విద్యా సంవత్సరానికి విద్యార్థుల ఉత్సాహభరిత అడుగులు**

# తెలంగాణలో మోగిన బడి గంట



**సదాశివనగర్ జూన్ 14 (జనంసాక్షి)**
వేసవి సెలవుల ముగింపుతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మళ్లీ విద్యా సందడి మొదలైంది. నేటి నుండి "మోగనున్న బడి గంట"తో విద్యార్థులు కొత్త విద్యా సంవత్సరానికి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని స్కూళ్లలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి.జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలల ప్రారంభానికి ముందు అన్ని స్కూళ్లను పరిశీలించి మౌలిక సదుపాయాలు సిద్ధం చేశారు. తరగతి గదుల శుభ్రపరిచే పనులు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణ వంటి పనులు పూర్తయ్యాయి.మొదటి రోజు నుంచే విద్యార్థులను స్వాగతించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. కొత్త విద్యార్థులకు ప్రవేశోత్సవాలు, ఉపాధ్యాయుల పరిచయ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పెంచేందుకు "బడిబాట" కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విద్యపై అవగాహన కల్పించనున్నారు.

విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీ ప్రారంభ దశలో ఉంది. మొదటి వారం లోపల ఎక్కువమంది విద్యార్థులకు సామగ్రి అందేలా చర్యలు తీసుకుంటున్నారు.సెలవులు ముగియడంతో పిల్లల దినచర్యను మళ్లీ స్కూల్ సమయానికి అలవాటు చేయడంలో తల్లిదండ్రులు నిమగ్నమయ్యారు. ఉదయం లేవడం, స్కూల్ సిద్ధతపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ స్కూళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కొత్త పుస్తకాలు, కొత్త తరగతులు, కొత్త స్నేహితులతో విద్యార్థులు స్కూల్‌కి తిరిగి వెళ్లేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## వచ్చే ఎన్నికల్లో కరీంనగర్‌లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే

- ఓట్ల చోరీ ఏ కాదు సీట్ల చోరీ పాల్పడుతుంది.
- ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి..
- డిసిసి అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..
- కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఎల్ఏ -2 శిక్షణ కార్యక్రమం.
- పీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్..



**కరీంనగర్ బ్యూరో, జూన్ 14 (జనంసాక్షి) :**
ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఎల్ఏ -2 (బూత్ లెవల్ ఏజెంట్-2) సభ్యుల శిక్షణ కార్యక్రమం ఆదివారం కరీంనగర్ నగరంలోని సీతారాంపూర్ పీఎం కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పీసీసీ ఉపాధ్యక్షుడు, మాస్టర్ ట్రైనర్ నమ్మిండ్ల శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, అర్బన్ డీసీసీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, లౌకికవాద ఓటర్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలకు పాల్ప డుతోందని ఆరోపించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, ప్రజాప్రతినిధి చురుకుగా పాల్గొని అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగుతున్నాయో లేదో పరి శీలించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి కుట్రలను అడ్డుకొని తీరుతామని ఓట్లు చోరీ కాకుండా ప్రతి కార్యకర్త సైనికుల వలె అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాస్టర్ ట్రైనర్, పీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ లో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో బూత్ స్థాయి నాయకులు, ఏజెంట్లు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో పాల్గొని ప్రతి ఓటును రక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, అర్బన్ డీసీసీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ... ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి ఇంటిలో ఉన్న ఓటర్ల వివరాలను సమగ్రంగా తెలుసుకుని ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ నమ్మిండ్ల శ్రీనివాస్ బీఎల్ఏ -2 సభ్యులు, బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సమగ్ర శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, వరాల నర్సింగం, గంట శ్రీనివాస్, పర్వతం మల్లేశం, గుమ్మడి రాజ్ కుమార్, మడుపు మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పడాల అజయ్ గౌడ్, కాంతాల జగన్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మూల రవీందర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, సిరాజ్ హుస్సేన్, పడిశెట్టి భూమయ్య, కాసెట్టి శ్రీనివాస్, వంగల విద్యాసాగర్, అబ్దుల్ రహమాన్, నిహాల్, కుంభాల రాజ్ కుమార్, మంద మహేష్, గంటకల్యాణి, మాలోతు మహాలక్ష్మి, హసీనా, జ్యోతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేపలకు వెళ్లి చెరువులో మత్స్య కార్మికుడు మృతి



**సైదాపూర్, జూన్ 14 ( జనంసాక్షి):**
మండలం లోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గూళ్ల శ్రీనివాస్(45) అనే వ్యక్తి ఆదివారం చేపలను పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందారు.మృతుడి కమారుడు మహేష్ తెలిపిన వివరాల ప్రకారం గొడిశాల లోగల పంజరేవు చెరువులో సొసైటీ సభ్యులతో కలిసి చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి వల తట్టుకోని మునిగి మృతి చెందారని,తన తండ్రి మృతికి ఎవరు కారణం కాదని, ప్రమాదవశాత్తు జరిగిందని మృతుని కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్సై కొప్పుల స్వాతి తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,అనంతర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఈసందర్భంగా ప్రజలు చెరువులు,కాలువలు,ఇతర నీటి వనరుల వద్ద చేపలు పట్టే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని,ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని ఎస్సై కొప్పుల స్వాతి సూచించారు.

# వరి విత్తనోత్పత్తి - బై బ్యాక్ మెథడ్ అగ్రిమెంట్ లాభాల పై వివరించిన ఏ ఓ యోగితా



**కథలాపూర్, జూన్ 14( జనంసాక్షి):**
బై బ్యాక్ విధానం లో గుర్తింపు పొందిన విత్తన సంస్థలు రైతులకు ముందుగానే విత్తనాన్ని అందించి పంట ఎదుగుదల సమయం లో తగిన సూచనలు చేస్తూ, పంట కోత తర్వాత వచ్చిన విత్తనాన్ని ( దిగుబడిని) తిరిగి మళ్ళీ అదే సంస్థ రైతుల నుండి అగ్రిమెంట్ ప్రకారం కొనుగోలు చేస్తుంది.
ముందుగానే చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం మార్కెట్ లోని హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా రైతులు ధరలను పొందుతారు.

**ప్రయోజనాలు:**
1) అగ్రిమెంట్ ప్రకారం ముందస్తు ధరల హామీ
2) మార్కెట్ విలువ కన్నా మెరుగైన ధరల అవకాశం
3) విత్తనం ఇచ్చిన సంస్థ ద్వారా సాంకేతిక సహాయం పొందే అవకాశం
4) ఆదాయం పెరుగుదల తో నాణ్యమైన వ్యవసాయం.

**గమనిక:**
గ్రామాలలో కొంత మంది రైతులు అనధికారికంగా సీడ్ ఫామ్ ల నుండి విత్తనాలు తీసుకువచ్చి ఎటువంటి ఒప్పందపత్రం లేకుండా విత్తనాలను అమ్ముతున్నారు ఇది చట్టపరమైన విధానం కాదు అని తెలియజేశారు.

**రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు**
ఎట్టి పరిస్థితుల్లోనూ మౌఖిక ఒప్పందాలపై ఆధారపడవద్దు.
విత్తన సంస్థతో తప్పనిసరిగా లిఖితపూర్వక ఒప్పందం చేసుకోవాలి.
సంస్థకు చెల్లుబాటు అయ్యే విత్తన లైసెన్స్ ఉందో లేదో పరిశీలించాలి.
విత్తన రకం, కొనుగోలు ధర, నాణ్యత ప్రమాణాలు, చెల్లింపు విధానం వంటి అంశాలు ఒప్పందంలో స్పష్టంగా ఉండాలి.
అనుమానాస్పద మధ్యవర్తుల ద్వారా విత్తనాలు కొనుగోలు చేయరాదు.
వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలి.
ఇట్టి అగ్రిమెంట్ వివరాలను,సీడ్ కంపెనీలు ఎమ్ ఏ వో మరియు ఏ ఈ వో లకు తెలియజేయాలి.ఇట్టి వివరాలను పంటనమోదులో సీడ్ ప్రొడక్షన్ లో నమోదుచేయడం జరుగును.ప్రస్తుతం వ్యవసాయంలో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, కరువు పరిస్థితులు, చీడపీడల ప్రభావం వంటి కారణాల వల్ల పంట నష్టాలు పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు కొంత భరోసా కల్పించే వ్యవస్థల్లో బై బ్యాక్ విత్తనోత్పత్తి విధానం ఒకటి.

**ఎల్-నినో పరిస్థితుల్లో రైతులకు**

**విత్తనోత్పత్తి వల్ల కలిగే ప్రయోజనాలు:-**

ప్రియమైన రైతు సోదరులారా,ఈ సంవత్సరం వాతావరణ నిపుణులు ఎల్-నినో ప్రభావం వల్ల సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ఎల్-నినో ప్రభావం కారణంగా వర్షాలు ఆలస్యంగా రావడం, మధ్య మధ్యలో ఎండలు ఎక్కువగా ఉండడం, పంటలపై ఒత్తిడి పెరగడం వంటి పరిస్థితులు ఏర్పడవచ్చు.ఇటువంటి అనిశ్చిత వాతావరణ పరిస్థితుల్లో రైతులు కేవలం దిగుబడి గురించే కాకుండా పంటకు గిట్టుబాటు ధర మరియు మార్కెట్ భద్రత గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో బై బ్యాక్ విత్తనోత్పత్తి విధానం రైతులకు అదనపు భరోసా కల్పించగలదు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సూచనలమేరకు , మార్కెట్ లో డిమాండ్ ఉన్నటువంటి సన్నరకాలు వేసుకోవలసిందిగా రైతులకు తెలియజేశారు.



## అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా..
## యాదవరాజుకు మేయర్ శ్రీనివాస్ ఘన సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నేషనల్ యూత్ ప్రాజెక్ట్ (ఎన్ వై పి), నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేని యాదవరాజును కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. 70 సార్లు రక్తదానం చేయడంతో పాటు గత మూడు సంవత్సరాల్లో 225కు పైగా రక్తదాన శిబిరాలు నిర్వహించి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న యాదవరాజు సేవలను మేయర్ కొనియాడారు. కార్యక్రమంలో జి. తిరుపతి,ఎం.డి.తాహీర్‌పాషా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నేరెల్ల గ్రామానికి చెందిన గుర్రం కార్తీక్, ముప్పట్ల చరణ్ రాజ్ ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం సాధించిన సందర్బంగా సన్మానం

**ధర్మపురి జగిత్యాల జిల్లా జూన్ 14(జనంసాక్షి):**
ధర్మపురి మండలం లోని నేరెల్ల గ్రామానికి చెందిన గుర్రం కార్తీక్, ముప్పట్ల చరణ్ రాజ్ ఇండియన్ అర్మీలో ఉద్యోగం సాధించినందుకు మరియు చిన్నారి ఈదునూరి రిషిక (ాబఇ లో అత్యధిక మార్కులు సాధించి బాసర ఐఐటీ లో విద్య అభ్యశించటానికి ప్రవేశం పొందినందుకు గాను గ్రామ మాజీ సర్పంచ్ పలిగిరి వసుంధర సత్యం వీరిని ఘనంగా సన్మానిస్తూ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగం సాధించాలని యువత చెడు అలవాట్లకు లోను కాకుండా అమ్మానాన్న ఆశయాలకు అనుగుణంగా మంచిగా చదువుకోని మంచి ఉద్యోగం పొందాలని ఇలాంటి వారికి గ్రామ మాజీ సర్పంచ్ గా మా ప్రోత్సాహము ఎల్లవేళలా ఉంటదని కోరడమైనది.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలి: సీపీఎం

**కరీంనగర్ టౌన్, జూన్ 14 ( జనం సాక్షి)**
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, డిక్లరేషన్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ కమాన్ చౌరస్తాలో ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎకరానికి రూ. 15 వేల పెట్టుబడి సాయం, కౌలు భరోసా, కూలి భరోసా, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు. రైతు భరోసా నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం, ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి నెలకు రూ. 26 వేల వేతనం కల్పించాలని, విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, అర్హులైన జర్నలిస్టులకు నివేశన స్థలాలు, గృహ నిర్మాణ సాయం అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన 400కుపైగా హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించిన ఆయన, హామీలు అమలయ్యే వరకు ప్రజలను సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు సుంకర సంపత్, ఎడ్ల రమేష్, డి. నరేష్, కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం విఫలము

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 15 (జనంసాక్షి)**
మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్ అన్నారు. ఆదివారము తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధమైన వేములవాడ కమిటీ మున్సిపల్ కార్యాలయములో యూనియన్ అధ్యక్షులు సరిపెల్లి నరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 మాసాలు గడుస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులందరికీ రూ 26 వేల కనీస వేతనం,మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని ఎన్నికల హామీలో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులు అనారోగ్యం పాలై చనిపోయిన వారి స్థానంలో, వయసు పైబడి 60 సంవత్సరాలు అయినందున పనిలో నుంచి తొలగించినందున వారి స్థానంలో వారి వారసులకు అవకాశం కల్పించాలని, మున్సిపల్ కార్మికులందరికీ కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల పై దశలవారీగా పోరాటాలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిందన్నారు. అందులో భాగంగా ఈనెల 18, 19 తేదీలలో మున్సిపల్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేయాలని, 22 న చలో కలెక్టరేట్, 29,30 తేదీలలో స్థానిక ఎమ్మెల్యేలు మంత్రుల క్యాంప్ ఆఫీసుల ముందు ధర్నా చేయాలని నిర్ణయించామన్నారు. అప్పటికి ప్రభుత్వము తమ సమస్యలు పరిష్కరించుకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి దొబ్బల లచ్చయ్య, సావనపల్లి శ్రీనివాస్, కావల్ల సత్తయ్య, గంగిశెట్టి రమేష్,కార్మికులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో గొర్రెలు మృతి

**ముస్తాబాద్ జూన్ 14 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం మొర్రాయి పల్లె గ్రామంలో రాగం పర్వతాలు గోర్లు మేస్తుండగా కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రెండు గొర్ల లు 30,000 ఉంటుంది ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## ఆర్ష ఫౌండేషన్ ఆర్థిక సహాయం..

**అంతర్గాం, జనంసాక్షి :**
రామగుండం నగరంలోని 38వ డివిజన్‌కు చెందిన సోమదుల రాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తూ కందుల సంధ్యారాణి ఆదేశాల మేరకు ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు హర్ష బూడిద రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని మృతుడి సతీమణికి అందజేశారు. ఈ సందర్భంగా హర్ష బుడిద మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ఆర్ష ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు ప్రకాష్ ,సూర్య నారాయణ, గణేష్ , రాహుల్,సాగర్,వెంకటేష్ ,కిరణ్, కుమార్, రాము ఆర్ష ఫౌండేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు మృతి

**ఉద్యమకారుల ప్రజాప్రతినిధుల, నాయకుల సంతాపం..**

**రాయికల్ జనంసాక్షి:**



రాయికల్ పట్టణానికి చెందిన ఎనగందుల లింగం గౌడ్ ప్రజా ఉద్యమాలలో సుపరిచితులుఆయన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆనాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీలో కీలకంగా బాధ్యతలు నిర్వహించి స్వరాష్ట్ర కాంక్షను ఆనాటి ప్రభుత్వాలకు వినిపించడం లో ఆయన కృషి అని నిర్వచనీయం ఎల్ఐసి ఏజెంట్ గా మందికి జీవన భద్రత కల్పించిన ఆయన సేవలు చిరస్మరణీయం తెలంగాణ రాష్ట్రం వచ్చాక రాయికల్ పట్టణానికి వారి సతీమణి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కూడా పనిచేశారు. ఆయన సేవలను స్మరించకుంటు ప్రజా నాయకులు తెలంగాణ ఉద్యమకారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న చిట్లేని వెంకటేశ్వరరావు మాధవి

**ముస్తాబాద్ జూన్ 14 (జనంసాక్షి)**
ఆపదలో ఆదుకునే వారే దేవుడు ఆ దేవుడు ఎవరో కాదండి గూడెం గ్రామానికి చెందిన చిట్లేని వెంకటేశ్వరరావు మాధవి దంపతులు ఎంతో మందికి ఆర్థిక సాయం అందిస్తూ. తల్లిదండ్రులు లేని పిల్లలను చూస్తూ వారికి నిత్యావసర సరుకుల అందిస్తూ వేలాది మందికి ఆర్థిక సాయం సహకారాలు అందిస్తూ లక్షలాది నిరుపేద గుండెల్లో వెంకటేశ్వరరావు మాధవి దంపతులు ఉండిపోయారు. నిరుపేదలు రోజు దేవునికి కాదు మొక్కేది వెంకటేశ్వరరావు మాధవికి రోజు వారి మనసులో నిలిచిపోయారు. అదేవిధంగా గంభీరావుపేట మండలం కొత్తపెల్లి గ్రామానికి చెందిన నిరుపేద మాదిగ కులానికి చెందిన గద్దం రాజు గుండెపోటుతో మృతి చెందాడు ఆ కుటుంబం రోడ్డున పడ్డారు. దానిని గుర్తించిన చిట్లేని అంజన్ రావు, హైదరాబాదులో ఉన్నటువంటి చిట్లేని వెంకటేశ్వరరావు మాధవి దంపతులకు సమాచారం అందించడంతో వెంటనే స్పందించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం మృతి భార్య సరితకు అందించారు. వారి కుటుంబ సమస్యను తెలుసుకొని చాలా బాధ పడ్డారు. అంజన్ రావు కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదు, తినడానికి తిండి లేదు, కట్టుకోవడానికి బట్టల్లేవు ,ఆ కుటుంబం యొక్క పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని వెంటనే వెంకటేశ్వరకు చెప్పడంతో ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందిస్తాను వారికి బట్టలు మరింత హార్థిక సాయం ఇస్తానని అన్నారు. ఆ నిరుపేద కుటుంబానికి దాతలు సాయం కొరకు ఎదురు



చూస్తున్నారు. మీకు తోచిన సాయం అందించగలరని వేయి కనులతో నిరుపేదలు చూస్తున్నారు. ఫోన్ పే నెంబర్ 9032 7592 04, 98 49 788213, ఈ నెంబర్లకు ఆర్థిక సాయం కోసం నిరుపేద పిల్లలు ఎదురుచూస్తున్నారు.

## వర్షాకాలంలో విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఈ రవీందర్

**కరీంనగర్ టౌన్, జూన్ 14 ( జనంసాక్షి)**
వర్షాకాలంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు, ఉరుములు-మెరుపుల కారణంగా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఆర్. రవీందర్ సూచించారు. తెగిపోయిన విద్యుత్ తీగలు, ఒరిగిన స్తంభాలు, ప్రమాదకర స్థితిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం ఇవ్వాలని కోరారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, స్విచ్ బోర్డులు, పరికరాలను తాకరాదని, వ్యవసాయ మోటార్లు, పంపుసెట్లు సరైన ఎర్తింగ్‌తో ఉండాలని రైతులకు సూచించారు. నాసిరకం వైరింగ్, నాణ్యతలేని పరికరాలు, ఎర్తింగ్ లేకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ సేవల కోసం 8712481489 వాట్సాప్ చాట్‌బాట్‌ను కూడా వినియోగించుకోవచ్చన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అన్ని సబ్‌డివిజన్లలో ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు పూర్వవైభవం తీసుకొచ్చిన యువత

**బోధన్, జూన్ 14 ( జనంసాక్షి ) :**
నూతన విద్య సంవత్సరం పునః ప్రారంభం అవుతుండటంతో జాడి జమాల్పూర్ గ్రామంలో గ్రామ యువత ఆదివారం ముందుకు కదిలి వచ్చి పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని శుభ్రం చేశారు. అలాగే పాఠశాల భవనంకు సొంత ఖర్చులతో రంగులు వేయించడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగినేని జ్యోతి నరేంద్రబాబు, ఉప సర్పంచ్ యాపారు శ్రావణ్, సహకార సంఘం చైర్మన్ దాసరి అంతయ్య, వార్డు మెంబర్ కోలి నరేష్, ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, రాజ్యలక్ష్మి మరియు గ్రామ పెద్దలు గోగినేని రాజేంద్రప్రసాద్, గురు బ్రహ్మం, వాసు, అశోక్, ప్రతాప్ గ్రామ యువత బెల్లంకొండ సురేష్, గోపి, శ్యాం నాయుడు, మహేష్, శ్రీకాంత్, చిక్కు, నరేష్, రవి, రాజేశ్వర్మ , పవన్ కళ్యాణ్, పెయింటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.





## జమ్మికుంట మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా గజవెల్లి మధుసూదన్..

**జమ్మికుంట, జూన్ 14 (జనం సాక్షి):**
తేదీ 13-6-2026 శనివారం రోజున జమ్మికుంట మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా అధ్యక్షులుగా గజవెల్లి మధుసూదన్ ను, కార్యదర్శిగా బండి కోటేశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గజవెల్లి మధుసూదన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను జమ్మికుంట మండల ఫర్టిలైజర్స్ అధ్యక్షునిగా ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జమ్మికుంట మండల ఫర్టిలైజర్స్ యజమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ అసోసియేషన్ లో కోశాధికారిగా చిదురాల శ్రీనివాసును, ఉపాధ్యక్షులుగా దోమ కుంట్ల రవి, చిదురాల విజేందర్, పి. రఘురాం, చిదురాల భాస్కర్ లను ఎన్నుకున్నారన్నారు. అలాగే సహాయ కార్యదర్శులుగా: నాతాడి బుచ్చిరెడ్డి, మాదూరి వీరేశలింగం, పైడిపల్లి కుమార్, మాద రాజకుమార్ లను ముఖ్య సలహాదారులుగా: చీరాల కృష్ణమూర్తి, దోమ కుంట్ల రమేష్, కొమురవెల్లి జగదీశ్వర్, నల్ల సత్యనారాయణ, అయిత సురేందర్, లను ఎన్నుకున్నారు. ఈసీ మెంబర్లుగా ఓల్లాల సతీష్, మాదూరి వెంకటేశ్వర్లు, గౌడ కుమార్, ఓల్లాల సంపత్ కుమార్, ఎం. శ్రీనివాస్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## ప్రమాదాలను అరికట్టేందుకు బోర్డు ఏర్పాటు చేసిన సురేష్



**ముస్తాబాద్ జూన్ 14 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గూడెం గ్రామంలో మూలమలుపు దగ్గర అతివేగం ప్రమాదకరం అని బోర్డు పెట్టడం జరిగింది ప్రేరణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడి సురేష్ సమాజ సేవ కార్యకర్తగా మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ గూడెం గ్రామంలో అతి ప్రమాదకరంగా ఉన్నటువంటి మూలమలుప వద్ద ఎన్నో ప్రాణాలు కోల్పోయారు. దాని దృష్టిలో పెట్టుకొని సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టి బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. మండల ప్రజలు ఆయన చేస్తున్నటువంటి సేవలను గుర్తించి ఇలాంటి వ్యక్తులను ప్రభుత్వం వారి యొక్క పెట్టుకున్నటువంటి సంస్థకు ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు కార్యక్రమంలో సర్పంచ్ శంకరయ్య, ఉపసర్పంచ్ నవీన్ మాజీ ఎంపిటిసి శ్రీధర్, మాజీ ఎంపిటిసి ఎల్లా గౌడ్ గంగ మద్రి శోభన్ బాబు మోహన్, వెంకట్ రంజిత్ వెంకట్రాజ్యం, దండు దేవయ్య, పాల్గొన్న పాల్గొన్నారు

## రెడ్డి నాయక్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ ఎన్నారై సెల్ అధ్యక్షుడు పర్వీజ్ అహ్మద్



కామారెడ్డి ప్రతినిధిజూన్ 14( జనం సాక్షి)
ఎస్టీ సెల్ కామారెడ్డి జిల్లా చైర్మన్ రెడ్డియా నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఎన్నారై సెల్ అధ్యక్షుడు పర్వీజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై రోగులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పలు వార్డులను సందర్శించిన నిర్వాహకులు చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. రోగులకు వైద్య చికిత్సతో పాటు మానసిక బలాన్ని అందించడం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి అవసరమైన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా పర్వీజ్ అహ్మద్ మాట్లాడుతూ రెడ్డి నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల ద్వారా రోగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి వారికి ఆనందాన్ని కలిగించడమే లక్ష్యమని అన్నారు. తాను ఎక్కడ ఉన్నా తన సొంత గడ్డ అయిన కామారెడ్డి ప్రజల కోసం హనుమాన్ జయంతి, వినాయక చవితి, బక్రీద్ వంటి పర్వదినాల సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. రోగులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తమ ఇళ్లకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ అంజాద్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి ఎం.ఏ. మాజిద్, క్రీడల విభాగం జనరల్ సెక్రటరీ సోహెల్, రవీంద్ర నాయక్, ఆలీదే బంజారా సేవా సంఘ సభ్యులు బాలు నాయక్, కృష్ణ నాయక్, సయ్యద్ రిజ్వాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజిత్, మోలు సామ్రాట్, రియాజ్, హర్షత్, తంజు తదితరులు పాల్గొన్నారు. అలాగే పలువురు సామాజిక సేవకులు, ఆస్పత్రి సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు హాజరయ్యారు.

## జూపాక శివమణికి ఇండియన్ ఐకాన్ అవార్డు

**హుజురాబాద్, జూన్ 14 (జనంసాక్షి ) :**
మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన జూపాక శివమణి కి ఇండియన్ ఐకాన్ అవార్డు తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, శ్రీవిరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక కళా పరిషత్ సంస్థల వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్ పత్రికా రంగంలో యువ జర్నలిస్టుగా సేవలను గుర్తించి ఇండియన్ ఐకాన్ అవార్డు కు ఎంపిక చేసి వరంగల్ లోని ఎన్ జి ఓ ఎస్ భవన్ లో ముఖ్య అతిథిలు మాజీ మంత్రివర్యులు శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ రెడ్డి, విశ్వకళా విరాట్ బ్రహ్మశ్రీ డా.వంగాల శాంతికృష్ణ ఆచార్య, బతుకమ్మ తల్లి గ్రంథకర్త డా.వనపర్తి పద్మావతి, సినీ నిర్మాత, సినీ నటులు అప్పినపల్లి భాస్కరాచార్యులు, శ్రీ జగద్గురు మునీశ్వర స్వామి ఆశ్రమ పీఠాధిపతులు బ్రహ్మశ్రీ శ్రీశ్రీశ్రీ బసవత్తుల రాజమౌళీశ్వరస్వామి చేతుల మీదుగా జూపాక శివమణి కి శాలువాతో సత్కరించి ఇండియన్ ఐకాన్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల వ్యవస్థాపకులు, సామాజికవేత్తలు, కళాకారులు, కవులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.





## వీణవంక బిల్ కలెక్టర్లు,కరోబార్ల సమస్యల పరిష్కారానికి హామీ పంచాయతి రాజ్ శాఖ మంత్రి సీతక్క

**వీణవంక జూన్ 14 (జనంసాక్షి)**
వీణవంక తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.బిల్ కలెక్టర్లు,కరోబార్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీఇచ్చారు.గ్రామ పంచాయతీ ప్రతినెల జీతాలను పెంచి ప్రతి నెల నేరుగా వారి శాలరీ అకౌంట్‌లోనే జమ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల నర్సింహులు,పిల్లి రవి యాదవ్, నాగరాజు, శ్రీధర్, సురేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొని సానుకూలంగా స్పందించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ శాస్త్రవేత్త అవార్డు అందుకున్న ప్రొఫెసర్ శంకర్

**పెద్దపల్లి,జూన్ 14 (జనంసాక్షి) :**




ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ విశ్వ విద్యాలయం లో పని చేస్తున్న ప్రధాన శాస్త్రవేత్త పెద్దపల్లి జిల్లా తెలుకుంట గ్రామ వాసి డా.మేకల శంకర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉత్తమ ప్రతిభ శాస్త్రవేత్త అవార్డు అందుకు న్నారు. నేలల ఆరోగ్య విభాగం, సహజ వనరులు, పర్యావరణ కేంద్రం రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భశీగా ప్రతిష్టాత్మకమైన డా బిఆర్ అంబేద్కర్ ఉత్తమ ప్రతిభ శాస్త్రవేత్త అవార్డును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమక్షంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ మధుర స్వామినాథన్ చేతులమీదుగా డా. మేకల శంకర్ కు అందించారు. అవార్డు అందుకున్న శంకర్ కు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అభినందలు తెలిపారు. జిల్లా యువత వ్యవసాయ సాంకేతిక విద్య వైపు మొగ్గుచూపాలని విజయ రమణారావు ఆకాంక్షించారు. కాగా అవార్డు అందుకున్న డా. మేకల శంకర్ కు జిల్లాలోని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు

**ముస్తాబాద్ జూన్ 14 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం మొర్రాయి పల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై జి జ్యోతి తెలిపారు. మాట్లాడుతూ పేకాట ఆడుతూ కుటుంబాలన్ని నాశనం చేసుకోవద్దు చేసుకోవద్దు పేకాట వలన అప్పులపలై ,తాగుడుకు బానిసలై కుటుంబాన్ని మొత్తం చిల్ల చిత్తూరు అవుతారు. పేకాట ఆడుతున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

## 34వ సారి రక్తదానం

**సుల్తానాబాద్,జూన్ 14(జనంసాక్షి) :**




34వ సారి రక్తదానం చేసి వ ా న వ త ్ వ ం చా టు కు న్నా ర ు. ఐ త ా రా జు ప ల్లి యువనాయకులు వై కే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌ డ్ . ఆ ది వా ర ం కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ప్రతిమ హాస్పటల్ లో కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ కి చెందిన కనపర్తి అనిల్ కి కాలు లోని నరానికి రక్తం గట్టకట్టడం వళ్ళ డాక్టర్ ఆపరేషన్ చేయాలనీ సూచించగా, వారికి అరుదైన రక్తం ా నెగటివ్ అవసరం ఉందని ఐతరాజుపల్లి యువనాయకులు వై కే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్ కి సమాచారం అందించగా, స్పందించిన సాయికిషోర్ గౌడ్ తనే నేరుగా వెళ్లి కరీంనగర్ లోని ప్రతిమ బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్బంగా సాయికిషోర్ గౌడ్ మాట్లాడుతూ, ఈరోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్బంగా ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం చాలా సంతోషం కల్పించిందని సమాజం లో రక్తదానం చేయడం చేపించడం అనేది ప్రతి ఒక్క యువకుడు ఒక బాధ్యత గా తీసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, రక్తదానం చేయడం అంటే ఒక ప్రాణదానం చేయడమేనని రక్తదానం చేయడం పట్ల ఎవరికి అపోహలు ఉండకూడదని తెలిపారు. ఈ సందర్బంగా 34వ సారి రక్తదానం చేసిన సాయికిషోర్ గౌడ్ ని వై కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్,గౌరవ సలహాదారులు విజేందర్ రెడ్డి, బాధిత కుటుంబసభ్యులు, పలువురు అభినందించారు.



## రక్తదానం చేసిన వారిని సన్మానించిన మాజీ ఎంపిటిసి జలందర్

**కథలాపూర్ జూన్ 14 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో సర్పంచ్ ముధం రవి మరియు గ్రామంలోని యువకులు పెద్దలు ప్రపంచ రక్త దినోత్సవ సందర్భంగా రక్తంనీ ఎన్నోసార్లు ఆపదలో ఉన్నవాళ్లకి ఇవ్వడం జరిగింది. చాలా సందర్భాల్లో ఇచ్చిన సందర్భంగా వారిని ఆదివారం రోజున మాజీ ఎంపీటీసీ దొప్పాలా జలంధర్ సన్మానించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని ఇచ్చి వారి ఆదుకోవాలని సిరికొండ గ్రామ సర్పంచ్ ముదం రవి తెలియజేశారు.

## డాగ్స్ స్క్వాడ్ కు చెందిన జాగిలాలతో అనుమానిత ప్రదేశాలలో విస్తృత తనిఖీలు



**కథలాపూర్, జూన్ 14(జనంసాక్షి)**
కథలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు,మెట్పల్లి డి.ఎస్.పి రాములు పర్యవేక్షణలో, కోరుట్ల సీఐ ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలలో, పాన్ షాప్ లలో,హోటళ్లలో మరియు బస్టాండ్ పరిసర ప్రాంతాలలో జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగినదని కథలాపూర్ ఎస్సై రవికిరణ్ తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ మండలంలోని కిరాణా షాపులలో పాన్ షాపులలో ఎవరైనా గంజాయి అమ్మితే కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపినారు.మాదకద్రవ్యాల వినియోగము మరియు రవాణాను అరికట్టడమే ఈ తనిఖీల యొక్క ప్రధాన ఉద్దేశం.

## గవర్నర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న కావేటి రాజగోపాల్

**పెద్దపల్లి,జూన్ 14(జనంసాక్షి) :**
గత నాలుగు ఐదు సంవత్సరాలుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తు,రక్తదాతలని ప్రోత్సహిస్తూ చేసినటువంటి సేవలకు గుర్తింపుగా ఆదివారం ప్రపంచ రక్త ధాతాల దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర అవార్డును అందుకున్నారు.అలాగే అత్యధికసార్లు రక్తదానం చేసిన కడమంచి శివ కి రాష్ట్ర అవార్డ్ లభించింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ సెక్రటరీ శ్రీ దాన కిషోర్ (ఐఏఎస్)మహేష్ భగత్ (డి ఐ జి) , శ్రీ రాములు సీఈఓ సెక్రటరీ , హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్పె మరియు తదితరులు పాల్గొనారు.



# నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

**● ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు**

**● పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి అనువైన స్థలాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశం**

**ఎలిగేడు,పెద్దపల్లి,జూన్ 14 (జనంసాక్షి) :**



జిల్లాలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదించిన స్థలాలను లిప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావులి ఆదివారం పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి ఎలిగేడు మండలంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్‌కు ప్రతిపాదించిన స్థలాన్ని, పెద్దకల్వల లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ లోని మహిళా పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లి లోని బంధంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న రూరల్ పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి సంబంధించి అనువైన స్థలాల ఎంపికపై సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రం లోపు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, పోలీస్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సంఘటిత శక్తితోనే రాజకీయ ప్రయోజనాలు

○ మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్

○ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా(23వ వార్డు కౌన్సిలర్)జడల సురేందర్ ఏకగ్రీవ ఎన్నిక

**పెద్దపల్లి,జూన్ 14(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్నికల్లో 23వ వార్డు కౌన్సిలర్ జడల సురేందర్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ అధికారి సాదుల వెంకటేశ్వర్ పటేల్ పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసింది.ఫలితాల ప్రకటన అనంతరం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన జడల సురేందర్‌కు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు అన్ని రంగాల్లోనూ రాణించే సత్తా కలిగిన వారని కొనియాడారు.ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో మున్నూరు కాపుల సంఖ్యను తక్కువగా చూపుతున్నారని,ఇది సామాజిక మరియు రాజకీయ వాటాను దెబ్బతీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని అధిగమించేందుకు ప్రతి యువకుడు బాధ్యతగా గ్రామాల్లోని ఇంటింటి వివరాలను సేకరించి,సరైన గణాంకాలను ప్రభుత్వానికి అందించాలని పిలుపు నిచ్చారు. చట్టసభల్లో మున్నూరు కాపులకు రావాల్సిన సముచిత వాటాను సాధించుకునేందుకు సంఘం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా కేంద్రంలో మున్నూరు కాపుల కోసం ఒక అధునాతన కమ్యూనిటీ హాల్ మరియు పేద విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయడమే తమ తక్షణ లక్ష్యమని,దీని కోసం స్థల సేకరణకు సంబంధించి ప్రభుత్వం మరియు స్థానిక నాయకుల మద్దతును కట్టుకొని నూతన అధ్యక్షుడు ముందుకు సాగా లన్నారు. కుల సంఘం అనేది కేవలం సంఘటితం కావడం మాత్రమే కాదని,అన్ని కుల సంఘాలతో సమన్వయం చేసుకుంటూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.నూతన అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన జడల సురేందర్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,కుల ఐక్యత కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య,రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్,మల్క రామస్వామి, ఎలువాక రాజయ్య,అమిరిశెట్టి రామస్వామి, బిరుదు క్రిష్ణ,తూముల శ్రీనివాస్,బండారు రామ్మూర్తి, ఆకుల మహేందర్,గంట రమేష్,వునుకొండ శ్రీధర్, విజయలక్ష్మి, హరి శంకర్, ఆకుల వివేక్ పటేల్, పూదరి మహేందర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కుల బాంధవులు పాల్గొని నూతన అధ్యక్షుని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రమాదకర స్థితిలో విద్యుత్ తీగలు

**పెద్ద కొడప్గల్ జూన్ 14 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామ శివారులోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకర స్థితిలో వేలాడుతున్నాయి. గ్రామానికి చెందిన రైతులు రాజాగౌడ్, అఫ్రోజ్ తో పాటు సాయిలు వ్యవసాయ పంట భూములు (చేను) వద్ద విద్యుత్ స్తంభాలు వంగడంతో పాటుగా విద్యుత్ తీగలు భూమికి చాలా తక్కువ ఎత్తులో వేలాడుతూ ప్రాణాంతకరంగా మారాయి. సుమారు చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. వ్యవసాయ పనులు చేసే సమయంలో విద్యుత్ ప్రమాదం సంభవించే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం వానాకాలం పనులు ప్రారంభమవుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద ఉన్న పంట భూమిలో పనులు చేయాలంటే రైతులు, కూలీలు భయాందోళన చెందుతున్నారు. నష్టం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సంబంధిత అధికారులు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

**అధికారులు పట్టించుకోవడం లేదు: అఫ్రోజ్**



మా చేనిలో విద్యుత్ వైర్లు తక్కువ ఎత్తులో వేలాడు తు న్నాయి. సుమారు నెల రోజుల క్రితం విద్యుత్ అధికారులను చేనికి తీసుకెళ్లి చూపించాను. కానీ ఈరోజు వరకు సరిచేయలేరు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

**గడ్డి మోపుకు తగిలే అవకాశం ఉంది: రాజాగౌడ్**



తక్కువ ఎత్తులో విద్యుత్ వైర్లు వేలాడడంతో గడ్డి మోపుకు తగిలే అవకాశం ఉంది. చేనులో వ్యవసాయ పనులు చేసేటప్పుడు విద్యుత్ షాక్ తగిలే అవకాశం ఉంది. వెంటనే వైర్లు సరి చేయండి.

**ప్రమాదం జరగకముందే సరి చేయండి: సాయిలు**



సెల్ టవర్ సమీపంలోని మా పొలం వద్ద విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో వేలాడుతున్నాయి. విద్యుత్ తీగలతో ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. వేలాడుతున్న విద్యుత్ తీగలను ప్రమాదం జరగకముందే సరి చేయండి.

## జూపాక శంకర్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న నల్ల మనోహర్ రెడ్డి

**సుల్తానాబాద్,జూన్ 14(జనంసాక్షి) :**



మండలం లోని నీరుకుల్ల గ్రామంలో ఆదివారం జూపాక శంకర్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో ముఖ్య అతిథిగా హాజరై, బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా, నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభను ప్రశంసిస్తూ, యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఇటువంటి టోర్నమెంట్ నిర్వహించిన గ్రామ సర్పంచ్ ని గ్రామ యువతను అభినందించారు.





## సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక!!



○ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా!

○ చొప్పరి సుమన్

○ ప్రధాన కార్యదర్శిగా నిట్టూరి శ్రీనివాస్

○ క్యాషియర్ గా కామని శ్రీకాంత్

**సుల్తానాబాద్,జూన్ 14(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలు నిర్వహించారు.అందులో భాగంగా ప్రతిరోజూ వాకింగ్ నిర్వహిస్తూ ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరి ఏకగ్రీవ నిర్ణయంతో యూనివర్సిటీ అథ్లెటిక్స్ క్రీడాకారుడు, అధ్యక్షుడిగా, చొప్పరి సుమన్,ప్రధాన కార్యదర్శిగా నిట్టూరి శ్రీనివాస్, కోశాధికారి గా కామని శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు గా అమిరి శెట్టి రాజలింగం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జాతీయ గీతాలాపన చేసి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ,నేటి ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల లో ఆరోగ్యం, చైతన్యం కల్పించడం, ప్రతి ఒక్కరిని నిత్యం వ్యాయామం వైపు ప్రోత్సహించడం ఎంతో అవసరం అన్నారు.రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని కేటాయించి వాకింగ్ చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా నడక అలవాటు చేసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని వివరించారు. ఉదయాన్నే స్వచ్ఛమైన వాతావరణంలో నడవడం వల్ల శరీరానికి తగిన ఆక్సిజన్ అందడంతో పాటు మనసుకు ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. వాకింగ్ అనేది ఖర్చులేని ఉత్తమ వ్యాయామమని, చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నడకను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. వాకర్స్ అసోసియేషన్ ద్వారా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక వాకథాన్‌ల, ఆరోగ్య శిబిరాలు, ఫిట్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించి మరింత మందిని వాకింగ్ వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమాజంలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం అసోసియేషన్ ప్రధాన లక్ష్యమని, అందరి సహకారంతో సంస్థను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎన్నికైన కార్యవర్గానికి, పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కార్యదర్శి లు గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సభ్యుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో మాజీ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువకులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

